# 7. చేతి వృత్తులు, చేనేత వస్త్రాలు

* సోది అంటే వ్యక్తుల భవిష్యత్తు గురించి చెప్పడం
* ధర్మవరం ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంలో జిల్లాలో వుంది. ధర్మవరం చీరలకు పేటెంట్ హక్కు కూడా లభించింది. ఈ చీరలను "లోముడి" వేయడం అనే సంప్రదాయ పద్ధతిలో నేత వేస్తారు. ధర్మవరం చీరలకు ఎ.పి లో మంచి గిరాకీ వున్నది.
* రైతులు మల్బరీ తోటలలో పట్టు పురుగును పెంచి పట్టు గూళ్ళను ఉత్పత్తి చేస్తారు. స్థానికంగా లభించే పట్టును కచ్చాపట్టు అని పిలుస్తారు. సూరత్ నుంచి కొనుగోలు చేసే పట్టును "జరీ" పట్టు అని పిలుస్తారు.
* కచ్చాపట్టు దారాలను పడుగుకు (నిలువుగా) పేక (అడ్డం)కు అనువుగా చేస్తారు. దీనిని సప్పూరి అంటారు.
* పట్టు దారాలకు రంగు అద్దడాన్ని "టై అండ్ డై" పద్దతి అంటారు.
* కంప్యూటర్ ద్వారా చీరకు అవసరమైన డిజైన్‌ను రంధ్రాలు వేయడం జాకార్టు కార్డులుగా చెప్తుతారు.
* పడుగు (నిలువు) పట్టుదారాలను నిలువుగా వుండే పడుగు చట్రం (డోలు) పైన అమరుస్తారు. దీనిని 'పడుగు చేయడం' లేదా "అంటడం" అంటారు.
* భారతదేశ చేనేత రంగంలో బెంగాల్ తర్వాత ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో వుంది. మర మగ్గాలు ఎక్కువగా వున్న రాష్ట్రం తమిళనాడు మహరాష్ట్ర, గుజరాతు, చేనేత రంగంలో మగ్గాలు ఎక్కువగా వున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్ కాగా తక్కువగా వుంది పంజాబ్. చేనేత వస్త్రాలకు కావలసిన ముడిపదార్థాలు సరుకులు మాస్టర్ వీవర్స్ అందిస్తున్నారు.
* ఎ.పిలో ఉప్పాడ (తూర్పుగోదావరి), మంగళగిరి (గుంటూరు), పొందూరు (శ్రీకాకుళం), వెంకటగిరి (నెల్లూరు) చీరాల (ప్రకాశం), శ్రీకాళహస్తి (చిత్తూరు)లో వున్నాయి. ఇవి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలు.
* చేనేత వస్త్రాల తయారీకి కావలసిన ముడి పదార్థాలు వాటి మార్కెటింగ్ సౌకర్యాలను ఎ'పిలో మాస్టర్ వీవర్స్ కల్పిస్తున్నారు.
* మాస్టర్ వీవర్స్ ముడిసరుకును సేకరించి చేనేత కార్మికులకు సరఫరా చేసి తయారైన బట్టలు వారు తీసుకుంటున్నారు.
* మాస్టర్ వీవర్స్ నేతకు సంబంధించిన మగ్గాలు, పనిముట్లు, ముడి పదార్థాలు ఋణాలపై అందిస్తున్నారు.
* కాని తయారైన చీరలు ఇతర మాస్టర్ వీవర్స్‌కు అమ్మగూడదు.
* ధర్మవరం చీరలు చక్కని రంగుల కలయిక, అద్భుతమైన బంగారు వన్నె డిజైనులతో మెరిసిపోయే పైటకొంగు, అంచులతో చూడగానే ఆకట్టుకునేలా వుంటాయి. కొనుగోలు దారుల అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా చీరలను నేస్తారు. మార్కెట్‌లో ఉండే డిమాండుకు అనుగుణంగా డిజైనులు రూపొందిస్తారు.

## బిట్లు

1. క్రింది వానిలో అసత్యమును గుర్తించండి.

ఎ) ధర్మవరం ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం జిల్లాలో వుంది.

బి) ధర్మవరం చీరలను "లోముడి" సాంప్రదాయ పద్ధతిలో వేస్తారు.

సి) సోది అంటే వ్యక్తుల భవిష్యత్తు గురించి చెప్పడం

డి) జరీ – అనే పట్టును కలకత్తా నుంచి తీసుకుని వచ్చి అమ్ముతారు.

1) ఎ మరియు బి 2) బి మరియు డి 3) డి మాత్రమే 4) బి మాత్రమే

2. కంప్యూటర్ ద్వారా చీరకు అవసరమైన డిజైను రంధ్రాలు వేయడం

1. టై అండ్ డై 2. సప్పూరి

3. జాకార్డు 4. వార్ప్ – వెఫ్ట్

3. సరియైన వాక్యం గుర్తించుము

ఎ. భారతదేశ చేనేత రంగంలో – బెంగాల్ ప్రథమ స్థానం

బి. భారతదేశ చేనేత రంగంలో – ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానం

సి. నిలువు పట్టుదారాలను నిలువుగా ఉండే పడుగు చట్రం (డోలు) పైన అమరుస్తారు దీనిని పడుగు చేయడం అంటారు.

డి. పట్టుదారాలకు రంగులు అద్దడాన్ని టై అండ్ డై పద్ధతి అంటారు.

1) ఎ మరియు బి 2) ఎ, బి, సి 3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

4. ఈ క్రింది వానిలో సత్యముగా వున్న వాక్యం గుర్తించండి.

ఎ. స్థానికంగా పట్టుగూళ్ళు నుంచి పట్టు తీయడాన్ని – కచ్చాపట్టు అంటారు.

బి. కంచిపట్టు దారాలను నిలువుగా అడ్డంగా ఏర్పాటు చేయడాన్ని స్థానికంగా – సప్పూరి అంటారు.

సి. ధర్మవరం చీరలకు పేటెంట్ హక్కు కూడా లభించింది.

డి. పైవన్నీ

1) ఎ మరియు బి 2) బి మరియు సి 3) ఎ 4) డి

5. క్రింది వానిలో సరికానిది గుర్తించుము.

ఎ) శ్రీకాళహస్తి (చిత్తూరు) బి) పొందూరు (శ్రీకాకుళం)

సి) వెంకటగిరి (కృష్ణాజిల్లా) డి) ఉప్పాడ (తూర్పు గోదావరి)

1) ఎ మరియు సి 2) సి మాత్రమే 3) బి మాత్రమే 4) బి మరియు డి

6. క్రింది వానిలో సరికానిది గుర్తించుము.

ఎ) చేనేత వస్త్రాల తయారీకి కావలసిన ముడి పదార్థాలు వాటి మార్కెటింగ్ సౌకర్యాలను ఎ.పిలో మాస్టర్ వీవర్ కల్పిస్తున్నారు.

బి) మాస్టర్ వీవర్స్ ముడిసరుకును సేకరించి చేనేత కార్మికులకు సరఫరా చేసి తయారు అయిన బట్టలు వారు తీసుకుంటున్నారు.

సి) మాస్టర్ వీవర్స్ నేతకు సంబంధించిన మగ్గాలు, పనిముట్లు, ముడి పదార్థాలు ఋణాలపై అందిస్తున్నారు.

డి) తయారైన చీరలు ఇతర మాస్టర్ వీవర్స్‌కు అమ్ముకోవచ్చు.

1) సి 2) డి 3) ఎ మరియు డి 4) బి మరియు సి

7. ధర్మవరం చీరలకు సంబంధించి గుర్తించుము.

ఎ) ఈ చీరలు చక్కని రంగుల కలయికతో వుంటాయి.

బి) కొనుగోలు దారులు అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా చీరలను నేస్తారు.

సి) మార్కెట్‌లో వుండే డిమాండుకు అనుగుణంగా డిజైనులు రూపొందిస్తారు.

డి) అద్భుతమైన బంగారు వన్నె డిజైనులతో మెరిసిపోయే పైట కొంగులతో తయారు చేస్తారు.

1) బి, సి, డి 2) ఎ, బి, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ మరియు డి

8. క్రింది వానిలో సరియైనది గుర్తించుము.

ఎ) మరమగ్గాలు ఎక్కువగా తమిళనాడు రాష్ట్రంలో ఉన్నాయి.

బి) మరమగ్గాలు ఎక్కువగా కేరళలో వున్నాయి.

సి) మరమగ్గాలు తక్కువగా మహరాష్ట్రలో వున్నాయి.

డి) మరమగ్గాలు తక్కువగా పంజాబ్ రాష్ట్రంలో ఉన్నాయి.

1) బి మరియు డి 2) ఎ మరియు డి 3) బి మరియు సి 4) సి మరియు డి

9. క్రింది వానిలో సరికానిది గుర్తించుము.

ఎ) "జరీ" అనే పట్టును కర్ణాటక రాష్ట్రం నుంచి కొనుగోలు చేస్తారు.

బి) స్థానికంగా లభించే పట్టును కంచిపట్టు అని పిలుస్తారు.

సి) పట్టుదారాలకు రంగులు అద్దడాన్ని పై అండ్ టై అని పిలుస్తారు.

డి) పైవన్నీ

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) సి మాత్రమే 4) పైవన్నీ

# 8.పారిశ్రామిక విప్లవం

* క్రీ.శ 1500 నుండి 1800 సం॥ మధ్యకాలంలో ఆఫ్రికా, అమెరికా, ఆసియా, యూరప్ ఖండాల దేశాల మధ్య వ్యాపారం బహువిధాలుగా వృద్ధి చెందింది. యూరోపియన్ వర్తకులు సబ్‌కాంట్రాక్ట్ పద్ధతిని ప్రారంభించారు.

* పారిశ్రామిక విప్లవం క్రీ.శ.1750-1850 పారిశ్రామిక విప్లవం మొదటిసారిగా బ్రిటన్ దేశం వచ్చింది. వస్తువులు ఉత్పత్తి బాగా జరిగింది.

  1. జేమ్స్‌వాట్ - ఆవిరిశక్తితో నడిచేయంత్రాన్ని కనిపెట్టారు.
  2. జాన్‌లేడన్ మెకడమ్ - కంకర రోడ్డును నిర్మించే పద్ధతిని కనిపెట్టాడు.
  3. జార్జి స్టీవెన్‌సన్ - చలనశక్తి యంత్రం కనిపెట్టాడు.
  4. రైట్ సోదరులు - విమానాన్ని కనిపెట్టారు.

* జేమ్స్‌వాట్ తాను తయారుచేసిన యంత్రాన్ని "బౌల్టన్" అనే పారిశ్రామిక వేత్తకు చూపించాడు. వారిద్దరు భాగస్వాములుగా ఈ యంత్రాలను తయారు చేయడ్ ప్రారంభించారు. 2/3 బౌల్టన్, 1/3 వంతు లాభాలను వాట్ పంచుకున్నారు. క్రీ.శ 1750-1850 మధ్యకాలంలో ఫ్యాక్టరీ విధానం అనే కొత్త పద్ధతి వచ్చింది. ఈ సమయంలో రోజుకు 12 గంటలు పనిచేసేవారు. జార్జి స్టీవన్‌సన్ చలనశక్తి యంత్రము లివర్‌పూల్ నుండి మాంచెస్టర్ వరకు 64 కి.మీ మార్గాన్ని గంటకి 46 కి.మీ భారీ సామాగ్రిని తీసుకువెళ్ళింది.

* 19 శతాబ్దంలో బాల కార్మికులు పరిస్థితి చాలా దారుణంగా వుండేది. వారు 12 గంటల పనిచేయవలసి వచ్చేది.

* జేమ్స్‌వాట్ ఇంగ్లాండు దేశానికి చెందినవాడు. అతడు హస్తకళాకారుడు యంత్రాలను తయారు చేసేవాడు.

* పారిశ్రామిక విప్లవ ఫలితాలు : ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్ళారు.

* పరిశ్రమలు, ఇతర పట్టణ కార్యకలాపాల ప్రజలకు జీవనోపాధిని కలిగించాయి.

* ఇళ్ళు, గుడారాలు ఎక్కువగా నిర్మించడం వలన పారిశుద్ధ్య తదితర సౌకర్యాల కల్పనకు ఆటంకంగా మారాయి.

* పౌర హక్కులు, కార్మికుల స్థితిగతులు, నివాసాలు నిర్మాణం, అభివృద్ధి గురించి ప్రజలు పోరాటాలు చేపట్టారు.

* తమ వ్యాపారం కోసం పారిశ్రామికాభివృద్ధి అవసరాల నిమిత్తం యూరోపియన్‌లు ముడి పదార్థాలు లభించే దేశాలను ఆక్రమించుకున్నారు.

## బిట్లు

1. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము.

ఎ)యూరోపియన్ వర్తకులు సబ్ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రారంభించారు.

బి)పారిశ్రామిక విప్లవం మొదటిసారిగా ఇంగ్లాండు వచ్చింది.

సి)పారిశ్రామిక విప్లవం కారణంగా వస్తువులు ఉత్పత్తి బాగా పెరిగింది.

డి)పారిశ్రామిక విప్లవం క్రీ.శ 1750 సం॥ ప్రారంభమైనది

1) ఎ, బి, సి    2) బి మరియు డి    3) ఎ, బి, సి, డి    4) బి, సి, డి

2. క్రింది వాటిని సరిగా జతపరుచుము.

| | | |
|---|---|---|
| 1. జేమ్స్‌వాట్ | : | ఎ) విమానము |
| 2. జాన్‌లేడన్ మెకడమ్ | : | బి) చలనశక్తి యంత్రము |
| 3. జార్జి స్టీవెన్‌సన్ | : | సి) ఆవిరి యంత్రం |
| 4. రైట్ సోదరులు | : | డి) రోడ్లు నిర్మాణం |

1) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి    2) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి    4) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

3. క్రింది వానిలో తప్పుగా వున్న వాక్యం గుర్తించండి.

ఎ)క్రీ.శ.1750-1850 మధ్యకాలంలో ఫ్యాక్టరీ విధానం అనే కొత్త పద్ధతి ఆవిర్భవించింది.

బి)చలనశక్తి యంత్రం లివర్‌పూల్ నుండి మాంచెస్టర్ వరకు 64 కి.మీ మార్గాన్ని గంటకి 46 కి.మీ వేగంతో వెళ్ళింది.

సి)19వ శతాబ్దంలో బాల కార్మికులు 16 గంటల పని చేయడం వలన బాగా అలసిపోయేవాళ్ళు.

డి)జేమ్స్‌వాట్ ఇంగ్లాండు దేశపు హస్తకళాకారుడు యంత్రాలను తయారు చేసేవాడు.

1) ఎ, బి, సి    2) బి, సి, డి    3) సి మాత్రమే డి) డి మాత్రమే

4. జేమ్స్‌వాట్ తాను తయారుచేసిన యంత్రాన్ని ఏ పారిశ్రామిక వేత్తకు చూపించాడు.

1. బేకన్    2. బీషర్

3. బౌల్టన్    4. బ్రౌన్

5. ఫ్యాక్టరీ విధానం అభివృద్ధి చెందడం వలన ఏ మార్పులు తీసుకొచ్చింది.

ఎ)శ్రామికశక్తి స్థానంలో - కొత్త యంత్రాలు

బి)ఆవిరిశక్తి వాడకం పెరిగింది.

సి)మరమగ్గాల స్థానంలో యంత్రాలకు ప్రాధాన్యం పెరిగింది.

డి)ఇవి భారీ స్థాయిలో వస్తువులను ఉత్పత్తి చేశాయి.

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ మరియు డి 4) ఎ, బి, సి, డి

6. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము.

ఎ) ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్ళారు.

బి) ప్రజలు హక్కులు కోసం, స్థితి గతులు కొరకు, నివాసాలు నిర్మాణం, అభివృద్ధి కోసం పోరాటాలు చేశారు.

సి) ఇళ్ళు, గుడారాలు ఎక్కువగా నిర్మించడం వలన పారిశుధ్య సౌకర్యాల కల్పనకు ఆటంకంగా మారాయి.

డి) పరిశ్రమలు, ఇతర పట్టణ కార్యకలాపాలు ప్రజలకు జీవనోపాధిని కలిగించాయి.

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) సి, ఎ, డి

7. ఫ్యాక్టరీల విధానం ఎప్పుడు ప్రారంభమైనది. (2017)

1. 1750 - 1850
2. 1850 - 1950
3. 1900 - 2000
4. 1800 - 1900

8. కంకర రాళ్ళతో రోడ్లు నిర్మించే పద్ధతిని కనుగొన్నది ఎవరు? (2017)

1. జాన్ లేడన్ మెకడమ్
2. జార్జి స్టీవెన్ సన్
3. జేమ్స్ వీట్
4. బౌల్టన్

# 9.ఫ్యాక్టరీలో ఉత్పత్తి - కాగితపు పరిశ్రమ

* ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రధానమైన కాగితపు పరిశ్రమలు వున్నాయి.
    1. రాజమండ్రి (తూర్పుగోదావరి)
    2. కర్నూలు
* కాగితపు మిల్లుకు సం॥ దాదాపుగా "25" మెగావాట్ల విద్యుత్ అవసరం కాగితము తయారీ ప్రక్రియ 5 దశలలో జరుగుతుంది.
    1. ముక్కలు చేయటం : దీనిలో యంత్రాలు సహాయంతో కర్రలను ముక్కలు ముక్కలుగా చేయటం.
    2. కలపగుజ్జు తయారీ : ముక్కలుకు రసాయనాలను కలుపుతారు.
    3. గుజ్జును పరచడం : కాగితం తయారీలో అత్యంత కీలకమైన దశ
    4. ఆరబెట్టడం చుట్టడం: కాగితపు గజ్జును ఆరబెట్టి చుట్టడం జరుగుతుంది
    5. కటింగ్ : కావలసిన పరిణామంలో ముక్కలుగా కటింగ్ చేయడం.
* ఈ కాగితాన్ని శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, సింగపూర్, మలేషియా, నైజీరియా, దక్షణ ఆఫ్రికా దేశాలకు వ్యాపారం చేస్తారు.
* ఇక్కడ పనిచేసే కార్మికులు ఇ.యస్.ఐ సదుపాయం కలదు. (E.S.I) ఇక్కడ శాశ్వత ఉద్యోగులు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.
* కాగితపు పరిశ్రమల్లో వెదురు, యూకలిప్టస్, సుబాబుల్‌ను ఉపయోగిస్తారు..
* ప్రస్తుతము సుబాబుల్ కలపను ఎక్కువగా ఉపయోగిస్తారు.

<u>బిట్లు</u>

1. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రధాన కాగిత పరిశ్రమలను గుర్తించండి.

   1) కర్నూలు - విశాఖపట్నం  2) రాజమండ్రి - శ్రీకాకుళం

   3) రాజమండ్రి - కర్నూలు  4) కర్నూలు - విజయనగరం

2. కాగితపు మిల్లుకు 1సం॥లో దాదాపు ఎన్ని మెగావాట్ల విద్యుత్ అవసరం.

   1. దాదాపు 30-40 మెగావాట్ల  2. దాదాపు 40-50 మెగావాట్ల

   3. దాదాపు 25 మెగావాట్ల  4. 35 మెగావాట్ల

3. కాగితం తయారీలో అత్యంత కీలకమైన దశ

   ఎ)ముక్కలు చేయటం  బి) కలప గుజ్జు తయారీ

   సి)గుజ్జును పరచడం  డి) కటింగ్

   1) సి, డి, బి  2) ఎ, బి, సి, డి  3) సి  4) డి

4. E.S.I ను విస్తరించుము.

   1. Employees Security Insurance  2. Employees Save Insurance

   3. Employees State Insurance  4. Employees Self Insurance

5. ఒక వస్తువు తయారు చేయడానికి అవసరమైన పదార్థాలను ........... అంటారు.

1) ముడి సరుకులు 2) ముడి పదార్థాలు 3) పై రెండూ 4) పైవేవీకాదు

6. కాగితపు పరిశ్రమల్లో సాధారణంగా క్రింది వాటిలో వేనిని ఉపయోగించరు.

1) యూకలిప్టస్ 2) వేప 3) వెదురు 4) సుబాబుల్

7. కాగితం తయారీలో ............ దశలో పాత్రలలో రసాయనాలు కలిపి బాగా మరిగిస్తారు.

1) ముక్కలు చేయటం 2) కటాగ్ 3) గుజ్జును పరచటం 4) కలపగుజ్జు తయారీ

8. క్రింది వాటిలో ఏ దేశంలో కాగితపు పరిశ్రమ మార్కెటింగ్ డిపో లేదు.

1) ఉత్తర కొరియా 2) శ్రీలంక 3) సింగపూర్ 4) దక్షిణాఫ్రికా

**NMMS - 2016**

9. పేపరు తయారీలో అత్యంత కీలకమైన దశ

1. ముక్కలు చేయడం 2. కలపగుజ్జు తయారీ

3. గుజ్జుకు పరచడం 4. కత్తిరించడం

**NMMS - 2015**

10. ఈ క్రింది పట్టణాలలో కాగితపు పరిశ్రమ లేని దానిని గుర్తించండి.

1. రాజమండ్రి 2. సిర్పూర్ కాగజ్ నగర్

3. భద్రాచలం 4. విశాఖపట్నం

11. కాగితం తయారీ ఎన్నిదశలలో జరుగుతుంది.

ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

1) బి 2) ఎ 3) డి 4) సి

12. ప్రస్తుత కాలంలో ఏ కలపను ఉపయోగించి పేపరు తయారు చేస్తున్నారు.

ఎ) తుమ్మ బి) గంథం సి) బొద్దుపొన్న డి) సుబాబుల్

1) సి 2) డి 3) బి 4) ఎ

# 10. రవాణా వ్యవస్థ - ప్రాధాన్యత

* రవాణా వ్యవస్థను 4 రకాలుగా వర్గీకరించారు.

1. రోడ్డు మార్గాలు
2. రైలు మార్గాలు
3. వాయు మార్గాలు
4. జల మార్గాలు

* **రోడ్డు మార్గాలు :** భారతదేశంలో రోడ్డును నిర్మించడం ప్రభుత్వ యాజమాన్యంతో జరుగుతాయి. జాతీయ రహదారులు వివిధ రాష్ట్రాల్లో నగరాలను కలుపుతూ నిర్మించినవి.

ఉదా : జాతీయ రహదారి నెం."7" ఇది దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి.

జిల్లాలను, చిన్న పట్టణాలను కలుపుతూ నిర్మించిన రోడ్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తుంది.

* **రైలు మార్గాలు :** భారతదేశంలోని ప్రయాణికులలో "1/5%" వంతు రైళ్ళలో ప్రయాణిస్తున్నారు. బొగ్గు, ఇనుము, ఎరువులు, సిమెంటు ఆహారధాన్యాలు, వస్తువులు రవాణా చేయడానికి ఉపయోగపడతాయి.

* **వాయు మార్గాలు :** ఎ.పిలో "6" దేశీయ విమానాశ్రయాలున్నాయి.

1. విశాఖపట్నం 2. తిరుపతి (రేణిగుంట) 3. రాజమండ్రి 4. గన్నవరం (విజయవాడ) 5. పుట్టపర్తి 6. కడప

* ఇది అత్యంత ఖరీదుతో కూడిన రవాణా మార్గం.

* **జలమార్గాలు :** ఎ.పిలో 15 ఓడరేవులు వున్నాయి. విశాఖపట్నం పెద్ద ఓడరేవు. అంతర్జాతీయ వర్తకం ఓడరేవుల ద్వారా జరుగుతుంది. కాబట్టి అత్యంత కీలకమైనది.

* **''ఎపియస్ఆర్‌టిసి'' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, 1,20,000 మంది ఉద్యోగులతో సుమారుగా 20,000 బస్సులను ప్రతిరోజు నడుపుతారు.

* **"రోడ్డుభద్రతా వారోత్సవాలు"** ప్రతి సం।। మొదటివారంలో నిర్వహిస్తారు.

* ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను ఏ విధంగా పాటించాలో ప్రజలకు తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా భద్రతా నియమాలను పాటించాలి. ఇలా పాటిస్తే ప్రమాదాలను, మరణాలను తగ్గించవచ్చు.

<u>బిట్లు</u>

1. రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రతి సం।। ఎప్పుడు చేస్తారు.
   1. ప్రతి నెల మొదటి వారంలో నిర్వహిస్తారు.
   2. మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తారు.
   3. ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తారు.
   4. ప్రతి సం।। మొదటి వారంలో నిర్వహిస్తారు.

2. క్రింది వాటిలో విమానశ్రయం లేనిది గుర్తించండి :

ఎ)విశాఖపట్నం

బి)కడప

సి)రాజమండ్రి

డి)కర్నూలు

1) ఎ మరియు సి 2) బి, సి, డి 3) సి 4) డి

3. క్రింది ఇచ్చిన వాటిలో అత్యంత కీలకమైనది. (వర్తకం ప్రకారం)

ఎ)రోడ్డు మార్గాలు

బి)రైలు మార్గాలు

సి)వాయు మార్గాలు

డి)జల మార్గాలు

1) ఎ మరియు బి 2) బి మరియు డి 3) డి మాత్రమే 4) బి మాత్రమే

4. క్రింది వాటిలో సరికాని వాక్యం గుర్తించుము.

ఎ)ఎ.పి లో "15" ఓడరేవులు కలవు.

బి)ఎ.పిలో విశాఖపట్నం పెద్ద ఓడరేవు

సి)ఎ.పిలో "8" విమానాశ్రయాలు వున్నాయి.

డి)భారతదేశంలో ప్రయాణీకులలో 1/8% వంతు రైళ్ళలో ప్రయాణిస్తున్నారు.

1) ఎ మరియు డి 2) సి మరియు డి 3) ఎ మరియు బి 4) బి మరియు డి

5. APSRTC ను విస్తరించుము.

1. Andhra Pradesh state Revenue Transport Corporation.

2. Andhra Pradesh state Railway Transport Corporation.

3. Andhra Pradesh state Road Transport Corporation.

4. Andhra Pradesh state Recruitment Transport Corporation.

6. క్రింది వానిలో సత్యమును గుర్తించండి.

ఎ)దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి "9"

బి)సరిహద్దు రక్షణ కల్పించడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. - రైలు మార్గాలు

సి)అత్యంత ఖరీదుతో కూడిన రవాణా మార్గం - వాయు మార్గాలు

డి)జిల్లాలను, చిన్న పట్టణాలను కలుపుతూ నిర్మించిన రోడ్లు ఎ.పి ప్రభుత్వం నిర్వహిస్తుంది.

1) ఎ మరియు బి 2) బి మరియు సి 3) సి మరియు డి 4) ఎ, బి, సి, డి